ప్రజాశక్తి

శనివారం 30 మార్చి 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

నిష్పక్షపాతంగా ఎన్నికల కోడ్ అమలు

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కలెక్టర్ డిల్లీరావు శుక్రవారం పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ, ఎన్నికల వ్యయం, ఎంసీఎంసీ తదితర విభాగాల నోడల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్) తదితరాల్లో ప్రగతిని విశ్లేషించడంతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఎంసీసీ బృందాలు మరింత క్రియాశీలంగా పనిచేసేలా చూడాలని.. క్షేత్రస్థాయి బందాలతో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో శుక్రవారం సాయంత్రం వరకు రూ. 1.53 కోట్ల నగదుతో పాటు మొత్తం రూ. 4.83 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు వివరించారు.నిఘాను కేవలం చెక్‌పోస్టులకే పరిమితం చేయకుండా ఇతర, కొత్త మార్గాలకూ నిఘాను విస్తరించాలని సూచించారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం, వాట్సాప్ నంబర్, ఓటర్ హెల్ప్‌లైన్ (1950), సీ విజిల్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), మీడియా తదితర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను క్షుణ్నంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె.మాధవి, ఎ.రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

డైలమాలో బాలశౌరి

- జనసేన బందరు ఎంపి అభ్యర్థిగా పరిశీలనలో మరో పేరు
- అవనిగడ్డ అసెంబ్లీలోనూ గందరగోళం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బిజెపి, టిడిపి, జనసేన కూటమిలో జనసేనకు కేటాయించిన సీట్లకు అభ్యర్థులను ఖరారు చేయడంలో ఆ పార్టీ అధిష్టానం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో జనసేన మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయడంపై సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరి డైలమాలో పడ్డారు. అభ్యర్థి ఎంపికలో తాత్సారం జరుగుతోందనే విమర్శలు ఆ పార్టీ శ్రేణుల నుండే వినిపిస్తోంది. అంతేగాక బాలశౌరిని కాదని తాజాగా సిద్ధార్థ ఇన్‌ఫ్రాటెక్ అండ్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ బండారు నరసింహారావుకు జనసేన టికెట్ కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది.

2004, 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్, వైసిపి నుండి వల్లభనేని బాలశౌరి గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ తరపున నర్సరావుపేట పార్లమెంట్ స్థానం నుండి, 2014లో వైసిపి తరపున గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి పోటీచేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో వైసిపి నుండి మచిలీపట్నం ఎంపిగా గెలుపొందిన బాలశౌరి ఇటీవల జనసేనపార్టీలో చేరారు. ఆయనకు పలువురు ఎంఎల్ఎల నుండి వ్యతిరేకత రావడంతో ఈసారి వైసిపి టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం నిరాకరించింది. దీంతో బాలశౌరి జనసేనలో చేరారు. జనసేన నుండి వెంటనే సీటు ఖరారవుతుందని పార్టీ శ్రేణులు ఆశించాయి. కానీ ఖరారుకాలేదు. ఇప్పటికి మూడు సార్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను బాలశౌరి కలిసినా ఫలితం లేకుండా పోయింది. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే కూటమి అభ్యర్థులకు ఆర్థికంగా ఎంత మేరకు సాయం అందిస్తారనే అంశంపైన సీటు ఖరారకు ముందే జనసేన అధిష్టానం స్పష్టత కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జనసేన అధిష్టానం సీటు ఖరారులో జాప్యం చేస్తోందనే చర్చ జరుగుతోంది. దీంతో ఎన్నికల్లో పోటీపై బాలశౌరి డైలమాలో పడ్డారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బాలశౌరికి ప్రత్యామ్నాయంగా ఆర్థికంగా బలమైన అభ్యర్థులను రంగంలో దించేందుకు జనసేన అధిష్టానం ప్రయత్నిస్తోందని తెలిసింది. దీనిలో భాగంగానే సిద్ధార్థ ఇన్‌ఫ్రాటెక్ అండ్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ బండారు నరసింహారావును సంప్రదించినట్లు చర్చ జరుగుతోంది. మరోవైపు అవనిగడ్డ అసెంబ్లీ స్థానంలోనూ అభ్యర్థిని ప్రకటించడంలో జనసేన తాత్సారం చేస్తోంది. అక్కడ వికృత శ్రీనివాస్, బండి రామకృష్ణ, బండ్రెడ్డి రామకృష్ణ పేర్లతో సర్వే నిర్వహించింది. వారం రోజుల క్రితం సర్వే నిర్వహించినా ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ పరిణామాలు జనసేన శ్రేణులను, ఈ పార్టీతో పొత్తుతో ముందుకు వెళుతున్న టిడిపి శ్రేణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 31వ డివిజన్లో చెత్త పన్నుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు

'చెత్త' పాలకులను సాగనంపండి

'మార్పు కోసం సిపిఎం' పాదయాత్రలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : చెత్తపన్ను రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం భారాలు పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మోపాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. చెత్తపన్ను మోపిన బిజెపి, వైసిపిలు చెత్త ప్రభుత్వాలేనన్నారు. మోడీతో జతకట్టిన టిడిపి ఈపాపంలో భాగస్వామిగా ఉందన్నారు. విజయవాడ 31వ డివిజన్ శ్రీనగర్, టీచర్స్ కాలనీల్లో శుక్రవారం "మార్పు కోసం సిపిఎం" పాదయాత్ర కొనసాగింది. ప్రభుత్వం నెలకు విధిస్తున్న చెత్త పన్ను రూ.120లను ఇళ్ల యజమానులు తమ వద్ద నుండి పీడించి మరీ వసూలు చేస్తున్నారని అద్దెదారులు వాపోయారు. పన్నులు, ధరల (మిగతా 6లో)

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శనివారం సాయంత్రం 6.35

సహర్ : ఆదివారం ఉదయం 4.49

దర్గా పెద్దలను కలిసిన సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఇండియా కూటిమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం భవానిపురంలోని హజరత్ గాలి షాహిద్ బాబా దర్గాలో పెద్దలను కోరుతున్న సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబ శివరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణా రావు తదితరులు పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి షేక్.ఆసిఫ్ కుమార్తె రేష్మ , కుమారుడు షేక్ జావిద్ శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం 50 డివిజన్ లో క్వారీ దగ్గర సాయిబాబా గుడి రోడ్లు తదితర వీధుల్లో ప్రచారం నిర్వహించారు. డివిజన్ ఇంచార్జ్ బంక విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రేష్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తున్న ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ప్రజలందరూ మరొక్కసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని భావిస్తున్నారని తెలిపారు. అదే క్రమంలో పశ్చిమ నియోజకవర్గంలో షేక్ ఆసిఫ్‌కి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి అవకాశం కల్పించారని, ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు బంక చాము, బంక శివ.సల్మా సుల్తానా, నవీన్. కరీం, రాళ్లపల్లి లక్ష్మి. గుండు లక్ష్మి, పద్మ, ఆర్కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బరోడాలో నందిగామ లారీడ్రైవర్ మృతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ లారీడ్రైవర్ బరోడా గ్రామంలో గుండెపోటుతో గురువారం మృతిచెందారు.

నందిగామ పట్టణంలో యాదవ బజార్ 6వ వార్డులో నివాసముంటున్న షేక్ అబ్దుల్ గని (36) వృత్తిరీత్యా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. లారీ గుజరాత్ వైపు కిరాయికు వెళ్లగా అక్కడే గుండెపోటుతో మృతిచెందాడు. అక్కడ లారీ ఆఫీస్ వారు విషయం తెలుసుకొని ఫోను ద్వారా నందిగామ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. లారీడ్రైవర్‌కు భార్య, బాబు, పాప ఉన్నారు.

పరసా సతీష్‌కు పరామర్శ

ప్రజాశక్తి-విసన్నపేట: విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పరసా సతీష్ (చిన్ని) సోదరుడు పరసా వెంకట భూషణం గత శనివారం పాలకొల్లు నరసాపురంలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు శుక్రవారం తాతకుంట్ల గ్రామంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరమాచనేని కృష్ణప్రసాద్, కోలేటి రంగారావు, దమ్మలపాటి సాంబశివరావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు దమ్మలపాటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెంలో...

జగ్గయ్యపేటలో...



మైలవరంలో...

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్‌టిఆర్ జిల్లాలో గుడ్‌ఫ్రైడేను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట, గండ్రాయి, మల్కాపురం, అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు, ముక్త్యాల, చిల్లకల్లు, గౌరవరం తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ జి జయరాజు ఆధ్వర్యంలో క్రీస్తు మాలాధారులతో సంఘుస్తులుతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. **నందిగామ:** నందిగామ ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ సెంటర్లో నిర్వహించిన శాంతి ర్యాలీలో ఎంఎల్‌ఎ పాల్గొని ప్రసంగించారు. **తిరువూరు:** తిరువూరు పట్టణ, గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు,ర్యాలీ నిర్వహించారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో స్థానిక ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తరువాత 14 స్థలముల పరిశుద్ధ సిలువ మార్గాన్ని గ్రామంలో నిర్వహించారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రెడ్డిగూడెం సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జి విశ్వనాథ్ దైవ సందేశం అందించారు. ఈ సందర్భంగా రెడ్డిగూడెం సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో గోగులమూడి రవీంద్రరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. **మైలవరం:** మైలవరం పురవీధుల్లో ప్రార్థనలు చేస్తూ సిలువను మోస్తూ భక్తి పాటలు ఆలపించారు. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ర్యాలీలో పాల్గొన్నారు. **అజిత్‌సింగ్‌నగర్:** విజయవాడ సింగ్ నగర్, శాంతినగర్, పాయకాపురం చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగ్‌నగర్ ఆర్‌సియం చర్చ్ ఫాదర్ గడ్డం జోజి మాట్లాడారు. పురవీధులలో వేలాది మందితో పరిశుద్ధ సిలువ మార్గం నిర్వహించారు. ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, మల్లాది విష్ణు, వైసిపి నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **కంచికచర్ల:** కంచికచర్ల మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్త సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఏసుక్రీస్తు దీవెనలు మనందరి కుటుంబాల పై ఉండాలని ప్రార్థన చేస్తూ సిలువలను భుజాలపై మోస్తూ కంచికచర్ల పురవీధుల్లో శిలువ ప్రదర్శన నిర్వహించారు. ఆర్‌సియం చర్చి ఫాదర్ పేరం దత్తు సందేశం వచ్చారు. **గంపలగూడెం:** శుక్రవారం గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా అన్ని చర్చిలలో ఉదయం తొమ్మిది గంటల నుండి ప్రార్థనలు నిర్వహించారు. సిలువను భుజాలపై మోపి పురవీధులలో ప్రదర్శించారు.

నందిగామలో...



రెడ్డిగూడెంలో...

సింగ్‌నగర్‌లో...

తిరువూరులో...

విస్సన్నపేటలో...

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి : డిసిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఓటు హక్కును ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా, ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేయాలని ప్రయత్నించిన ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం రాత్రి నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్ తో కలిసి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని, ఓటర్లు తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవడం అనేది గొప్ప విషయం అని, అటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఎదుటివారు ఎవరైనా రెచ్చగొడితే సంయమనం పాటించాలని కోరారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉందని, ప్రతి ఒక్కరు దీనిని దష్టిలో ఉంచుకొని ప్రవర్తించాలన్నారు. సోషల్ మీడియాలో ఎటువంటి వ్యతిరేక పోస్టులు పెట్టవద్దని, వ్యతిరేక పోస్టులు పెట్టేటటువంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు గ్రూప్ అడ్మిన్ సైతం శిక్షార్హులు అవుతారన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇళ్లల్లో జరిగేటటువంటి కార్యక్రమాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, సమావేశాలు, సదస్సులకు మైకు, వాహనాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని మైక్, వాహనాలను వినియోగించాలన్నారు. సాధ్యమైనంతవరకు మద్యానికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో ఎటువంటి గొడవలు జరిగినా తప్పనిసరిగా వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని అప్పుడే రానున్న తరాల వారికి సైతం మనం ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. నందిగామ ఏసిపి డాక్టర్ రవి కరణ్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని, పార్టీలపై, నాయకులపై అభిమానం ఉండవచ్చు కానీ ప్రస్తుత ఎన్నికల కోడ్ నేపథ్యంలో అటువంటి అభిమానాన్ని మనసులోనే దాచుకోవాలి కానీ బహిరంగంగా వెల్లడించకూడదన్నారు. గొడవలకు వెళ్లి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, గొడవలకు వెళ్లే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు, కొట్లాటలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సీఐ జనార్దన్ రావు, చిల్లకల్లు పోలీసులు, గ్రామ నాయకులు ఎస్ నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, కోటా కష్ణ, కాకనబోయిన నరసింహారావు, మెట్టెల రమణ, సుధాకర్, జొన్న పట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిసిపి శ్రీనివాసరావు

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గన్నవరంలో...

గుడివాడలో...

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎనలేని కషి చేస్తుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి గుడిసె, కార్మికుడి చక్రం, రైతన్న, నాగలి జెండాగా వారి సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ముల్పూరు సాయికల్యాణి, ఆళ్ల గోపాలకష్ణ, జస్తి వెంకటేశ్వరావు, పుట్ట సురేష్, అరుమాళ్ళ కష్ణ రెడ్డి, గొడ్డలి చిన్న రామారావు, నాగమణి, కంబంపాటి లక్ష్మి, దేవినేని సులోచన రాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : పేదవాడికి పట్టెడన్నం, నిలువనీడ, ఒంటినిండా బట్టకప్పుకుని ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించాలన్న మహోన్నత ఆశయంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ఆవిర్భ వింపజేశారని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రాద్ అన్నారు. తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావదినం పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పా ర్టీ పతాకం ఎగురవేసి అనంతరం కేకకట్చేసి స్వీట్లు పంచారు. పార్టీ నాయకులు జంపాన గుర్నాధరావు, యెనిగళ్ల కుటుంబరావు, ఉయ్యూరు చైర్మన్ వి సత్యనారాయణ, మాజీ చైర్మన్లు జంపా న పూర్ణచం ద్రరావు, ఖుద్దూస్, కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం శుక్రవారం (ప్రజా వేదిక)లో పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తితో 1982లో తెలుగుదేశం పార్టీని అన్న ఎన్టీఆర్ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పోలాసి ఉమ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : నియోజకవర్గ కేంద్రమైన పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి, టిడిపి, జనసేన పార్టీల పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పార్టీ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే వెంట్రప్రగడ పార్టీ కార్యాలయం ముందు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ నాయకులు ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, షేక్ బాబావాలి, బచ్చు రఘునాథ్, బచ్చు మల్లికార్జునరావు, లుక్కా పిచ్చయ్య అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : స్థానిక పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు, గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జునరావు, తోట రాంబాబు, కడవకొల్లు నాంచారయ్య, ఉప్పాల పోతురాజు ,పూత బోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

ఉయ్యూరులో..

పెదపారుపూడిలో...

కోడూరులో...

బిబి జాన్‌కు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : విజయవాడ ఎంబీబీకే భవన్లో పనిచేస్తున్న నాగూర్ భాష మాతృమూర్తి బిబిజాన్(65) గురువారం ఆమె స్వగహంలో మృతిచెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె. ఆమె పార్థివ పార్థ్వదేహాన్ని శుక్రవారం ఎంబీబీకే భవన్ ఇంచార్జ్ తులసి రావు , అజయ్ ప్రసాద్, మొవ్వ మండల కమిటీ సభ్యులు ఉప్పలపు వెంకటాద్రి, మద్దుల బసవరావు, కొనకళ్ల రాంబాబు, పామర్తి శ్రీను తదితరులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచా యతీ శివారు కోటగిరి లంకలోని కల్వరి పుణ్యక్షేత్రం వద్ద కర్ర సంతోషం జ్ఞాపకార్థం వారి కుమారుడు న్యాయవాది కర్ర సుధాకర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శుక్రవారం ఆర్.సి.యం చర్చ్ విచారణ గురువు ఫాదర్ గొర్రు సురేష్ మెర్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ గో రుముచ్చు క్రీస్తు రాజు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

టిడిపికి ఆస్తి కార్యకర్తలే : నారా భువనేశ్వరి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : తెలుగుదేశంపార్టీకి ఉన్న పెద్ద ఆస్తి కార్యకర్తలేనని చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అరెస్ట్ సమ యంలో గుండెపోటు మృతి చెందిన మచిలీపట్నం నగర పరిధిలోని 23వ డివిజన్ ఉల్లింగిపాలెం, బందరు మండలం కోన గ్రామాల్లో మృతి చెందిన టీడీపీ కార్యకర్తలు మట్టా సోమయ్య, పిట్ల బసవయ్య కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం కొన గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన నాయకులు బండి రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, పొగాకు జయరాం పాల్గొన్నారు. **ప్రజాశక్తి- ఘంటసాల** : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో నిజం గెలవాలి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టుకు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, మండలి వెంకట్రామ్, తుమ్మల చౌదరి బాబు, పర్చూరి సుభాష్ చంద్రబోస్, తెలుగు మహిళలు ఘన స్వాగతం పలికారు.

బందరులో మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

ఘంటసాల మండలంలో...

సభ్యులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొడాలి నాని

టిడ్కో గృహాలకు రుణమాఫీ చేయాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో ఏర్పాటు చేసిన 7900 టిడ్కో ఇళ్లకు రూ.650 కోట్లు రుణమాఫీ చేయాలని ఎమ్ఎల్ఏ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని)కి శుక్రవారం ఆయన ఇంటివద్ద టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రంగుల సంగమ్మ, బసవ అరుణలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో టిడ్కో కాలనీ రుణమాఫీ ఎజెండాగా పెట్టలేదని, దీనివల్ల గుడివాడలోని 7900 మంది పేదలు ఒక్కొక్కరు 7 లక్షల రూపాయల నుండి 9 లక్షల రూపాయల వరకు బ్యాంకులకు బకాయిలు పడ్డారని, 20 సంవత్సరాల పాటు నెలకు 3500 రూపాయల నుండి 4500 వరకు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం నాని మాట్లాడుతూ డబ్బులున్నవారు నెమ్మదిగా చెల్లించాలని డబ్బులు లేని వారికి తరువాత ప్రభుత్వంతో మాట్లాడి వన్ టైం సేటిల్ మెంట్ చెప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మద్దెల దుర్గ, కమిటీ సభ్యులు షేక్ గౌస్‌పీరా, పాలేపు దుర్గ, అధికారుల ఆదినారాయణ, అప్పలనాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని కృష్ణారెడ్డి మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : సీపీఎం సానుభూతిపరుడు కట్టా కృష్ణారెడ్డి (70) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం హరిబాబు, పలువురు పార్టీ నాయకు లు పెదఓగిరాలలో కృష్ణారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈసందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వామపక్షాల సిద్ధాంతలు నమ్మి కడవరకు కట్టుబడి ఉన్నారని కీర్తించారు. సమాజం, వ్యవస్థమార్పుకోరే వ్యక్తుల్లో కష్ణారెడ్డి ఒకరని కొనియాడారు. ఈసందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పార్టీ నాయకులు కె శివనాగేంద్రం, మాదల వెంకటేశ్వరరావు, రంగరావు, సీనియర్ నాయకుడు అన్నే సుబ్బారావు, బి రాజేశ్, గోపాల్, డాక్టర్ ఎస్ తిరుమలరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : రంజాన్ మాసం పురస్కరించుకుని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు శుక్రవారం ఉయ్యూరు చిన్న మసీదులో ముస్లింలకు జనసేనపార్టీ నాయకులు కార్తికేయ ఫౌండేషన్, జనసేన పార్టీ నాయకుడు కార్తికేయ ఆధ్వర్యంలో పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. పార్టీ నాయకులు జరుగు ఆదినారాయణ, బి.ప్రసాద్ తదితరులు పాల్గొని సేవలందించారు.

అక్రమ లేఅవుట్లను ధ్వంసం చేస్తున్న మున్సిపల్ అధికారులు

అక్రమ లేఅవుట్లు ధ్వంసం

ప్రజాశక్తి-నందిగామ: మునేటి ఒడ్డున ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లకు తెరలేపిన రియాల్టర్లకు చుక్కలు కనపడేలా టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ వెంచర్లను ధ్వంసం చేసారు.న ందిగామ పట్టణంలోని 8వ వార్డ్ పరిధిలోని(మునేటి సమీపాన గల)సర్వే నెంబర్లు 620, 621 లలో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంతో వేసిన భారీ అనధికార అక్రమ లేఔట్ ను గుర్తించామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. సదరు అక్రమ లేఔట్ లోని సరిహద్దు రాళ్ళను తొలగించి రోడ్లను ధ్వంసం చేశామని తెలిపారు. అదేవిధంగా రాఘవాపురం డొంక సమీపంలోని మరొక సర్వే నెంబరు 624/1 లో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణ అక్రమ లేఔట్ నందు వేసినటువంటి సరిహద్దు రాళ్ళను తొలగించుట జరిగినదని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ హేమమాలిని మాట్లాడుతూ అనధికార లేఔట్ లలో ప్లాట్లను కొనుగోలు చేసి మోసపోవద్దని , సదరు ప్లాట్లకు భవిష్యత్తులో సైతం ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని తెలిపారు. ఈ విషయంలో నందిగామ పట్టణ ప్రజలు తగు అవగాహనతో మెలగాలని కోరారు.మధ్యతరగతి కుటుంబాలనే టార్గెట్ చేస్తూ మునిగిపోయే ప్రాంతాల్లో(మునేటి ఒడ్డున)ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లే అవుట్లు వేసి అంటకట్టాలని చూసిన రియాల్టర్స్ గ్యాంగ్ ఆటలకు కళ్ళెం వేశారని నందిగామ పట్టణ ప్రజలు మరియు మధ్యతరగతి వారు కమీషనర్ కు ధన్యవాదాలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని వెల్వడం లక్కిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1992 సంవత్సరాలలో 6 నుండి10 వతరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సంఘం సహకారంతో శుక్రవారం గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని వెల్వడం మెయిన్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రవాస భారతీయులు పూర్వ విద్యార్థి ఐలూరు రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగిరెడ్డిమాట్లాడుతూ మా పూర్వ విద్యార్థి సంఘం తరఫున మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాభివద్ధికి కషి చేస్తామన్నారు. ఐదేళ్లుగా వేసవిలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రామకోటరెడ్డి, లక్కిరెడ్డి చిన్న పుల్లారెడ్డి, ఎర్రమల నరసింహారెడ్డి, గుర్రాల కోటేశ్వర్ రెడ్డి, శా గంజనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలెం మదిన మసీద్‌లో షేక్ జాన్ సైదా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టిడిపి విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్న బాబు పాల్గొన్నారు. మండలంలోని బండిపాలెం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో పాత అన్న క్యాంటీన్ వద్ద జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నేతలతో కలిసి టిడిపి ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా వెంకట నరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన రామలక్ష్మి, మైనేని రాధా, కర్రి శేషగిరిరావు, గింజుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు:** టిడిపి మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి జెండాను మాజీ జెడ్‌పిటిసి గజ్జి కృష్ణమూర్తి ఎగురవేశారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి చింతల గురవయ్య, నల్లమోలు నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, నల్లపునేని కొండ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ కాకానినగర్‌లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొని కేక్ కట్ చేశారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, చాట్ల చందా తదితరులు పాల్గొన్నారు. **మైలవరం:** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మైలవరం, జి కొండూరు మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బోసు బొమ్మ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను గజమాలతో సత్కరించారు. **వన్‌టౌన్:** పశ్చిమ నియోజకవర్గం బుద్ధా వెంకన్న టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా టిడిపి జెండాను ఆవిష్కరించారు. 52వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ఈగల సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, చిప్పుళ్ల వెంకటేశ్వరరావు, శ్రీలం శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరావు, తాడిశెట్టి అశోక్, గంటా రాజు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

మైలవరంలో...

పెనుగంచిప్రోలులో...


వన్‌టౌన్‌లో...

నందిగామలో...

తిరుపతమ్మ చిన తిరునాళ్ల విజయవంతం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా ఆఖరి రోజు శుక్రవారం యాత్రికులు బోనాల సమర్పణతో ఉత్సవాలు ముగిసాయి. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో వివిధ శాఖల అధికారులు, ఆలయ అధికారులు ఎంతో ఉత్సాహంతో సమన్వయంగా పని చేసి విజయ వంతం చేశారు. చివరి రోజు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు, అమ్మవారికి పాల పొంగళ్లు సమర్పించారు. ఈ ఉత్సవాలను విజయ వంతం చేసేందుకు సహకరించిన అధికారులకు, గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉత్సవాలు ముగిసిన సంధర్భంగా శనివారం ఆలయంలోని హుండీలు లెక్కింపు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆసక్తి గల వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న వచ్చినన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం చెరువుకొమ్ము పాలెం చెరువులో అనుమతులు లేకుండా అక్రమ మట్టి తోలకాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. జెసిబి లతో పది అడుగులు గుంతలు తీసి మట్టి తోలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నందిగామ ట్రాన్స్‌కో ఎఇ దిబ్బయ్య శు క్రవారం తెలిపారు. నందిగామ మండల పరిధిలో నందిగామ టౌన్, అంబారుపేట, అనాసాగరం, చందాపురం, ఐతవరం, కంచల, కేతవీరునిపాడు గ్రామాలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపవేయటం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇద్దరి మధ్య ఘర్షణ : వెల్వడంలో ఉద్రిక్తత

ప్రజాశక్తి-మైలవరం: మిత్రుడి మరణ వార్త విని చివరిసారిగా చూసొద్దామని వెళ్లిన ఒకరిపై మరి కొంతమంది దాడి చేయడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వెల్వడంకు చెందిన వైసిపి నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు తోట తిరుపతిరావు స్నేహితుడు పత్తిపాటి ఏసోబు గురువారం రాత్రి మరణించాడు. ఉదయం మృతదేహాన్ని సందర్శించి బంధువులను పరామర్శిద్దామని తోట తిరుపతిరావు మరికొందరితో కలిసి గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లాడు. వైసీపీ నాయకుడు వెల్వడం సర్పంచ్ ధర్మరాజు, తిరుపతిరావు గత రెండేళ్లుగా మట్టి తోలకాల విషయమై పలు సందర్భాల్లో ఘర్షణ పడ్డారు. ఒకరిపై ఒకరు కేసులు కూడా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఏసోబు ఇంటి వద్ద ఉన్న ధర్మరాజు ఒక్కసారిగా తిరుపతిరావుపై చేయి చేసుకున్నాడు. ఆ కారణంగా తిరుపతిరావును ఎందుకు కొట్టారని తిరుపతిరావు వర్గం ధర్మరాజుతో వాదనకు దిగారు. దీంతో రెండు వర్గాల మధ్య మాటమాట పెరిగి తోపులాటకు దారి తీయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతిరావు జరిగిన విషయాన్ని అక్కడే ఉన్న పెద్దల దృష్టికి తీసుకు వెళ్ళాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రెండు వర్గాల వారిని అక్కడ నుంచి చెదరగొట్టారు. గొడవ సద్దుమనగక పోగా మైలవరం పోలీస్ స్టేషన్ వద్దకు తిరుపతిరావు చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో మైలవరం పోలీస్ స్టేషన్ వద్ద మరి కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అ కారణంగా సర్పంచ్ ధర్మరాజు కత్తులు కటారులు తీసుకొని తనను చంపడానికి వచ్చాడని, బంధువులను కూడా విచక్షణారహితంగా తిట్టారని, సర్పంచ్‌కు వత్తాసు పలుకుతున్న ఎరమల రాంభూపాల్ రెడ్డి, ఉదయ భాస్కం రెడ్డిలు తనను అంతమొందించేందుకు కుట్రలు పన్నుతున్నారని తిరుపతిరావు ఆరోపించారు. తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ

అధ్వానంగా గన్నవరం-ఆగిరిపల్లి రోడ్డు

• పెద్దపెద్ద గుంతలతో ప్రయాణం నరకప్రాయం



రోడ్డు పాడైపోయి పైకి తేలిన రాళ్లు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నుంచి ఆగిరిపల్లి వెళ్లాలంటే వరకప్రాయంగా మారింది. ఈ రోడ్డుకు ఎప్పుడు మోక్షం కలిగిద్దనే ఆవేదనతో ప్రజలున్నారు. బి.బిగూడెం, గొల్లనపల్లి, తోటపల్లి గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా తయారైంది. గన్నవరం నుంచి ఆగిరిపల్లి వెళ్లాలంటే నరకప్రాయంగా మారిందని దీనికి ఎప్పుడు మోక్షం కలుగు తుందని అంటున్నారు. బి బి గూడెం గ్రామం వద్ద పెద్ద గోతులు పడి రోడ్డంతా అధ్వానంగా ఉందని, ఎప్పుడు రోడ్డు వేస్తారని స్థానికులు మొర పెట్టుకుంటున్నారు. అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శ ఉంది. రాత్రుళ్లు ఈ రోడ్లో గన్నవరం నుంచి ఆగిరిపల్లి వెళ్లాలంటే ఏం జరుగుతుందోనని భయపడు తున్నారు. టూ వీలర్ వాళ్ళు, వాహన చోదకులు భయంతో బిక్కుబిక్కుమంటూ వెళ న్నారు. బిబి గూడెం ఊరు మొదటి నుంచి ఊరు చివర వరకు మరీ ఘోరంగా మోకాళ్ళలో గోతులు పడ్డాయి. గొల్లనపల్లి కోరి నుంచి టిప్పర్ లారీలు తిరగటం వల్ల ఈ రోడ్డు దారుణంగా గోతులు పడ్డాయని వాపోతు న్నారు గ్రామస్తులు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రోడ్డు బాగు చేయాలని అంటున్నారు. చిక్కవరం అడ్డరోడ్ దగ్గర, గొల్లనపల్లి ఊర్లో కూడా తారు రోడ్డు మోకాలు లోతు గోతులు పడటం వల్ల జనం ప్రమాదాలకు గురవు తున్నారు. గొల్లనపల్లి ఊరి బయట పోలవరం వంతెనకు

గోతులమయంగా ఉన్న రోడ్డు

రెండు వైపులా దెబ్బ తిన్నది. వాహన చోదకుడు గోతుల్లో పడి ఆసుపత్రి పాలవుతున్నారు. కొన్నిసార్లు వాహ నాలు ఢీకొని పలువురు మృతిచెందుతున్నారు. ఈ రోడ్డు అభివృద్ధి చేయడానికి 20 కోట్ల రూపాయలతో టెండర్ వేశారు. కాంట్రాక్టర్ శంకుస్థాపన చేశారు. కొద్దిగా వరకు పనులు చేసి వదిలేసారు. బిల్లులు రాకపోవడమే కారణం అని అంటున్నారు. ఈ రోడ్డుపై నిత్యం వందల లారీలు వెళుతుంటాయి. 10 గ్రామాల ప్రజల ప్రయాణి స్తుంటారు. గోతుల్లో పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు బారిన పడుతున్నాయి. ఈ రెండు నెలల కాలంలో 20 మంది గాయపడ్డారు. ముగ్గురు మరణించారు. ఆటోలు కూడా బోల్తాపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డుపై పడిన గోతులను పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వార్డుల్లో ప్రచారం చేస్తున్న కొడాలి నాని

ఎంఎల్ఎ కొడాలి నాని ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం మూడవ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం 6,7వ వార్డులో ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీలు పెయ్యల ఆదాం, గద్దె పుష్పరాణి, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో నందు డయల్ యువర్ డిఎం కార్యక్రమం శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోను ద్వారా తెలపాలని కోరారు. ప్రయాణికులు 9959 225466 నెంబర్ కు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ఫోన్ చేసి తెలియజేయాలని డిపో మేనేజర్ కోరారు.

వాటర్ కూలర్ వితరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని వెలువోలుకు చెందిన పడమటి అమరేశ్వరరావు తన తండ్రి గోపాలకృష్ణ జ్ఞాపకార్థం స్థానిక బేతని చర్చికిరూ. 1500 విలువ చేసే వాటర్ కూలర్ ను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ఎర్రగొండ ప్రసాద్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాత పడమటి అమరేశ్వర రావు, ఎర్రగొండ మధుబాబు తదితరులు పాల్గొన్నారు

బాలికలకు పాదరక్షలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక ఎవిలిన్ ప్రాజెక్ట్ ఫర్ గర్ల్స్(ఛార్లి బాలికల వసతి గృహం) నందు ఉండే 50 మంది బాలికలకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 15 వేల రూపాయలు విలువచేసే పాదరక్షలు శుక్రవారం పంపిణీ చేశారు. లైఫ్ స్టైల్ ఫుట్ వేర్ మచిలీపట్నం యజమాని చొప్పర అనిల్, వారి స్నేహితులు రిహన ట్రేడర్స్ (హైదరాబాద్) ఫయాజుద్దీన్ సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బందరు తాలూకా మహిళా సబ్ ఇన్స్పెక్టర్ పద్మ మాట్లాడుతూ ముఖ్యంగా సెల్ఫోన్ల వాడకాన్ని బాలికలు అలవర్చుకోవద్దని, జీవితంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని, తద్వారా వారు ఆశ్రయం పొందిన వసతి గృహాలకు అండగా నిలబడాలని దిశా నిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు ఎ అర్ కె ప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణలంకిశెట్టి బాలాజీ,సభ్యులు భవాని, రమాదేవి, రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

రాయపూడి వేణుగోపాలరావుతో చర్చిస్తున్న బొబ్బ గోవర్ధన్

జనసేన నేతలతో బొబ్బ గోవర్ధన్ వరుస భేటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన టికెట్ ఆశిస్తున్న ఎన్ఆర్ఐ అవనిగడ్డ మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామానికి చెందిన బొబ్బ గోవర్ధన్ నియోజక వర్గంలోని జనసేన నాయకులతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావును ఆయన స్వగృహం వద్ద శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిధిలో ఎవరున్నా జనసేన దే గెలుపంటూ జోస్యం చెప్పారు. కూటమి వాటాలో అవనిగడ్డకు జనసేన టికెట్ కేటాయించడంతో అవనిగడ్డ అసెంబ్లీ బరిలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని జనసేన టిడిపి ముఖ్య నేతలను వరుసగా కలుస్తూ తనకు అవకాశం ఇస్తే అందరూ సహకరించాలని కోరుతున్నారు. త్వరలో అవనిగడ్డ సీటు అభ్యర్థి ఉత్కంఠతపై క్లారిటీ వచ్చే అవకాశం ఉండటంతో బొబ్బ గోవర్ధన్ వరుస బేటీలు చర్చనీయాంశం అవుతున్నాయి.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : జనసేన

మాట్లాడుతున్న రాయపూడి వేణుగోపాలరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను వెంటనే తీర్చాలని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి మంచినీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డలో ఈ పరిస్థితి ఉంటే నియోజకవర్గం లోని తీర ప్రాంతంలోని ప్రజలు ఈ ఎండాకాలం ఎన్ని ఇబ్బందులు పడవలసి వస్తుందో అర్థం కావడం లేదన్నారు. మార్చి నెలకొరకే అవనిగడ్డ గ్రామపంచాయతీ వాళ్ల ప్రజలకు తాగునీరు అందించే పరిస్థితి లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. అనేక గ్రామసభల్లో తాగునీరు డ్రైనేజీలు బాగుచేయాలని మొరపెట్టుకున్న నాయకులు గానీ అధికారులు గానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకర మన్నారు. 13 ఎకరాల్లో అవనిగడ్డ నడిబొట్టులు నిర్మించిన గుర్రపు చెరువు నీరు నిరుపయోగంగా ఉందని, అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా కనపడు తుందన్నారు. కాలువకు నీరు వచ్చినప్పుడు భూగర్భ జలాలు నిండుగా ఉండి చుట్టుపక్కల ప్రజలకు తాగునీరుకు ఇబ్బంది లేకుండా ఉండేదని, పాలకుల అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈరోజున అవనిగడ్డలో గత కొన్ని రోజుల నుండి తాగునీరు అందించలేకపోతున్నారని ఆరోపించారు. అందువల్ల పంచాయతీ వారు తక్షణమే స్పందించి మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పంచాయతీ కార్యాలయం ఎదుట దీక్ష చేపడతామని హెచ్చరించారు

సిపిఎం నాయకురాలు వెంకట నరసమ్మ మృతికి నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు తాతినేని వెంకట నరసమ్మ (86) శుక్రవారం చనిపోయారు. మరణం వార్త తెలియగానే మండలం సిపిఎం నాయకులు వాకా రామచంద్ర రావు, తుమ్మల చంద్రమౌళి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామచంద్రరావు మాట్లాడుతూ కొడాలిలో తాతినేని సత్యం నరసమ్మ కుటుంబం ఆనాడు సిపిఎం అభివృద్ధికి ఎంతో కృషి చేసారని,సిపిఎం బ్యాంకు అధ్యక్షులుగా మూడు సార్లు పని చేసారని, వారు చనిపోవటం పార్టీకి తీరని లోటని మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి వెలగా నరసింహ హరావు, రఘు, ఉమామహేశ్వరావు, వంగల సుబ్బారావు, యాదనపూడి

మధు, కరీముల్లా, శీలం నారాయణ రావు సంతాపం తెలియ జేశారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఘంటసాల మండల వైసిపి నాయకులు నరసమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పలువురు వైసిపిలో చేరిక



వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : మండల పార్టీ అధ్యక్షుడు నక్క గాంధీ, మండల జేసీఎస్ కన్వీనర్ అవిర్నేనేని శేషగిరిరావు, బాపులపాడు మండల ఎంపీపీ ఎర్రగొళ్ల నగేష్ కృష్ణాజిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రామాంజ నేయులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బి సి సెల్ జనరల్ సెక్రటరీ. చెన్నుబోయిన శివయ్య తోపాటు దాదాపు 60 మంది సభ్యులు టిడిపిని వీడి గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ సమక్షంలో శుక్రవారం వైసీపీ చేరారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శివయ్య 30 ఏళ్ల రాజకీయ జీవితంలో బాపులపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టిడిపి బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ ఉన్నాను. ఈ సదర్భంగా శివయ్య మాట్లా డుతూ టిడిపి పార్టీలో బీసీలు అణచివేతకు గురవు తున్నారని విమర్శించారు. దీన్ని ఎన్నో సార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సరి చేయాలని ప్రయత్నించిన వారు సైతం బీసీలను తక్కువ చూపుతో చూస్తున్నారని దీనికి నేను తీవ్ర మనస్థాపానికి గురై పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు పెద్ద పేట వేస్తున్నారని మంత్రివర్గంలో సముచిత స్థానం కలిగిస్తున్నారని అంతేకాకుండా దిగువ స్థాయిలో ఉన్న కార్యకర్తలను సైతం ప్రతి ఒక్కరిని గుర్తిస్తున్నారని తెలిపారు.

ఎంబివికె కంప్యూటర్ వేసవి శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఎంబివికె ఆధ్వర్యాన కంప్యూటర్ వేసవి శిక్షణ నూతన బ్యాచ్‌లు ప్రారంభిస్తున్నట్లు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ విభాగం బాధ్యులు టి.క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, డిటిపి, సి లాంగ్వేజ్, ఇంటర్నెట్ బేసిక్స్ కోర్సులకు కొత్త బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యాలయంలో నేరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 0866 2578044, 9490098042 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

పాదయాత్రలో ప్రచారం చేస్తున్న సిపిఎం నేతలు బాబూరావు తదితరులు

'చెత్త' పాలకులను సాగనంపండి

(మొదటి పేజీ తరువాయి)

భారాలపై తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్, క్లీన్ ఎపి ముసుగులో చెత్త పన్ను భారాలను ప్రజలపై మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "చెత్తపన్ను చెల్లించొద్దు...చెల్లించకుండా పాలకులకు నిరసన తెలపండి...చెత్తపన్ను మోపిన బిజెపి, టిడిపి కూటమిని, వైసిపిని గద్దె దించండి, ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడుతున్న సిపిఎం, కమ్యూనిస్టులను గెలిపించండి.." అని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ పేరుతో దేశవ్యాప్తంగా చెత్తపన్ను ప్రతిపాదన తెచ్చిన పాపం మోడీ, బిజెపిలదన్నారు. కేంద్రం షరతులకు లొంగి వైసిపి అందరికంటే ముందే చెత్తపన్నును జనంపై మోపిందన్నారు. బిజెపితో టిడిపి జతకట్టి ఆ పాపంలో భాగస్వామి అయ్యిందన్నారు. పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యతన్నారు. పౌర సదుపాయాల కల్పనను కూడా వ్యాపార సరుకుగా పాలకులు మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లలో అద్దెకున్నవారితో సహా ప్రతి కుటుంబం నుండి రూ.6 వేల వరకు పాలకులు చెత్త పన్ను వసూలు చేశారని వివరించారు. రోడ్లపై చిరు వ్యాపారాలు చేసే వారితో సహా చిన్నా, మధ్యతరగతి వ్యాపారుల వద్ద నుండి ఈ ఏడాదికి రూ.1800 నుండి రూ.24 వేల వరకు నాలుగేళ్లలో రూ.72 వేల నుండి లక్ష రూపాయల వరకు పీడించి మరీ ప్రభుత్వాలు వసూలు చేశాయన్నారు. వికలాంగుల పొందే పింఛన్లలోనూ కోత పెట్టి, చెత్తపన్నుకు జమ వేసుకోవడం అమానుషమన్నారు. చెత్తపన్ను చెల్లించకపోతే పథకాలు రద్దు చేస్తామని బెదిరించి వసూలు చేయటం దారుణమన్నారు. క్లీన్ ఏపీ క్లాప్ పథకం పేరుతో వైసిపి ప్రభుత్వం తమ తాబేదారులకు, బడా కంపెనీలకు క్లాప్ వాహనాలను కాంట్రాక్టర్లకు కట్టబెట్టి ప్రతినెలా కోట్ల రూపాయలు చెల్లిస్తోందన్నారు. పేదల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్న చెత్త పన్నులను బడా కంపెనీలకు కట్టబెట్టడం గర్హనీయమన్నారు. పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకున్న విధానమే ప్రమాదకరమన్నారు. మున్సిపాలిటీలను వ్యాపార సంస్థలుగా మార్చిన పట్టణ సంస్కరణల విషయంలో బిజెపి, వైసిపి, టిడిపిలది ఒకే దారి అన్నారు. గత ఐదేళ్ల నుండి బిజెపి, వైసిపి ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజలను దోచుకుంటున్నాయని వివరించారు. ఇప్పుడు టిడిపి కూడా జతకట్టిందన్నారు. మోడీ విజన్ పొగుడుతూ మూడోసారి బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని ఉవ్విళ్లూరుతున్న టిడిపి... చెత్తపన్ను, ఇంటిపన్ను, నీటి మీటర్లు, విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు తదితర దుశ్చర్యల్లో భాగస్వామి అయ్యిందన్నారు. అందుకే చెత్తపన్ను వేసిన చెత్త విధానాలను ఎదుర్కోవాలంటే ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. చెత్త పన్ను భారాల రద్దుకు నికరంగా, నిరంతరాయంగా పోరాడే సిపిఎం, కమ్యూనిస్టు అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎంకు ఓటు వేయాలని కోరారు. అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కోట కళ్యాణ్, జిల్లా నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, నాయకులు టి.ప్రవీణ్, నాగరాజు, ఆషా, షకీలా, కష్ణమూర్తి, మురళి, సుందర రామరాజు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో బోణీ కొట్టేనా ?

●బరిలో వైసిపి నుండి కైలే, టిడిపి నుండి వర్ల ●కాంగ్రెస్ అభ్యర్థిగా డి.వై.దాస్ ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ స్వగ్రామం నిమ్మకూరు పామర్రు నియోజకవర్గ పరిధిలో ఉంది. 2009లో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కృష్ణాజిల్లా పామర్రు ఎస్‌సి రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా ఏర్పాటైంది. ఆ తర్వాత జరిగిన మూడు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గంపై సాంప్రదాయంగా ఉన్న పట్టు నిలబెట్టుకునేందుకు వైసిపి ప్రయత్నిస్తోంది. ఇక్కడ నుంచి ఎలాగైనా విజయం సాధించాలని టిడిపి ప్రయత్నిస్తోంది. పామర్రు నియోజకవర్గంలో వైసిపి నుంచి సిట్టింగ్ ఎంఎల్‌ఎ కైలే అనిల్‌కుమార్, టిడిపి నుంచి వర్ల కుమార్ రాజాలను ఆయా పార్టీలు అభ్యర్థులుగా ప్రకటించాయి. మరోపక్క ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంఎల్‌ఎ డి.వై. దాస్ పోటీకి సిద్ధపడటం రాజకీయవర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, మొవ్వ, పెదపారుపూడి మండలాలతో పామర్రు నియోజకవర్గం ఏర్పాటైంది. ఈ ఐదు మండలాల్లో పురుష ఓటర్లు 88,815 మంది, మహిళా ఓటర్లు 94,340 మంది, ఇతర ఓటర్లు ముగ్గురు ఉన్నారు. మొత్తం 1,83,612 మంది ఓటర్లున్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో పామర్రు

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఉప్పులేటి కల్పన సమీప టిడిపి అభ్యర్థి వర్ల రామయ్యపై 979 స్వల్ప ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. అయితే ఎన్నికల అనంతరం ఉప్పులేటి కల్పన టిడిపిలో చేరారు. 2019 ఎన్నికల్లో ఆమె టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అనుకూల పవనాలు వీయడంతో ఈ నియోకవర్గ వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన కైలే అనిల్ కుమార్ జిల్లాలోనే అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనిల్ కుమార్‌కు 88,547 ఓట్లు వచ్చాయి. పోలైన ఓట్లలో 56.15 శాతం వైసిపి అభ్యర్థికి వచ్చాయి. జిల్లాలోనే అత్యధికంగా 30,873 ఓట్ల మెజార్టీతో అనిల్‌కుమార్ విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఉప్పులేటి కల్పనకు 57,674 ఓట్లు వచ్చాయి. పోలైన ఓట్లలో టిడిపికి 36.57 శాతం మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో టిడిపి నూతనంగా వర్ల కుమార్ రాజాను అభ్యర్థిగా ప్రకటించింది. అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తమ పార్టీని తిరిగి గెలిపిస్తాయని వైసిపి నేతలు చెబుతున్నారు. నియోజకవర్గంలో రహదారులు అధ్వానంగా మారడం, అభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం, నియోజకవర్గంలోని క్వారీల నుంచి పెద్దఎత్తున జరిగిన ఇసుక అక్రమ రవాణా, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఈసారి తమ పార్టీని గెలిపిస్తాయని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా డి.వై.దాస్!

నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా డి.వై.దాస్ పోటీచేసి గెలుపొందారు. ఇటీవల డి.వై.దాస్ తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. గతంలో తాను ఎంఎల్‌ఎగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ ప్రచారం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లను, ప్రముఖులను కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ క్రమంలో దాస్ చీల్చే ఓట్లు ప్రధాన పార్టీల్లో ఎవరికి నష్టం కలిగిస్తాయనే అంశంపైన నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. దాస్ పోటీతో తమ ఓటు బ్యాంకుకు గండి పడుతుందేమో అని రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

మీడియా సమావేశంలో ఎగ్జిబిషన్ వివరాలు వెల్లడిస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, స్ఫూర్తి శ్రీనివాస్, గుండు నారాయణ తదితరులు

31న సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ ఎగ్జిబిషన్

ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ

ప్రకృతి, పర్యావరణం, పక్షుల పట్ల మానవులు సహృదయంతో స్పందించి వాటి పరిరక్షణకు పాటుపడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిడిఎఫ్ శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. నగరంలో బాలోత్సవ్ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న చిరుప్రాణి పిచ్చుకను కాపాడుకునేందుకు స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ చేస్తున్న కృషిని కొనియాడారు. స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ డైరెక్టర్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ప్రధాన కార్యదర్శి 'స్ఫూర్తి' శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలోని తమ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో ఫోరంఫర్ ఆర్టిస్ట్స్ సహకారంతో ఈనెల ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం 2.30 నుంచి రాత్రి 8 గంటల వరకు జాతీయ స్థాయిలో సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ ఎగ్జిబిషన్, బహుమతీ ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. నగరంలోని రాఘవయ్య పార్క్ సమీపంలో గల బాలోత్సవ్ భవన్లో జరిగే ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను అమర్ చిత్ర కథ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కష్ణ కిరణ్ లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. కామ్రేడ్ జిఆర్‌కె అండ్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ల నారాయణ రావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవ్ కమిటీ అధ్యక్షులు ఎస్.పి.రామరాజు, ప్రముఖ కవి అనిల్ డానీ, మ్యాట్రిక్స్ ఐఐటి, మెడికల్ అకాడమీ డైరెక్టర్ పి.ఏడు కొండలు యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. పిచ్చుకల సంరక్షణకు పాటుపడిన స్పారో ప్రొటెక్షన్ అండ్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరా మహేష్, స్పారో చిత్రాలను గీసే తెలంగాణాకు చెందిన రమేష్ సుంకోజు, తన పెన్షన్ డబ్బుల్లో సగం పిచ్చుకల కోసం ఖర్చు చేస్తున్న తునికి చెందిన పోలుపర్తి దాలి నాయుడులను ఈ సందర్భంగా సత్కరించనున్నట్లు తెలిపారు.

కరూర్ వైశ్యా బ్యాంక్ సిబ్బంది రక్తదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కరూర్ వైశ్యా బ్యాంక్ సిబ్బంది శుక్రవారం రక్తదానం చేశారు. లబ్బీపేటలోని డివిజనల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బి.హనుమయ్య, లయన్ చిగురుపాటి మంజువాణి వరప్రసాద్, 316 డి బ్లడ్ బ్యాంక్ వారు సహకారం అందించారు. ఈ సందర్భంగా కరూర్ వైశ్యా బ్యాంక్ డివిజనల్ హెడ్ కె.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తమ బ్యాంక్ చేపట్టిన సామాజిక కార్యక్రమంలో భాగంగా తమ సిబ్బంది ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. లయన్ బి.హనుమయ్య మాట్లాడుతూ ఒకరి రక్తదానం ముగ్గురిని బతికిస్తుందన్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ జె.ఎన్.శంకర్, జెవి.సుబ్రహ్మణ్యం, పి.శివరాజు పాల్గొన్నారు. మొత్తం 30 యూనిట్ల రక్తం సేకరించారు.

రక్తదానం చేస్తున్న కరూర్ వైశ్యా బ్యాంక్ సిబ్బంది

గ్రామపంచాయతీ కార్యాలయం, పెరికీడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 8/2024 **తేది : 29-3-2024**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, పెరికీడు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2024 నుండి ది.31-3-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలం పనిచేయుటకు గాను ది. 30-3-2024వ తేదీ సాయంత్రం 3 గం॥లకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కొరకు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

పని వివరములు	కావల్సిన వ్యక్తులు	టెండరు పనికాలము	ధరావత్తు
1. మంచినీటి సరఫరా	1	ది.1-4-2024 నుండి ది.31-3-2025 వరకు	1000/-
2. పారిశుధ్య నిర్వహణ	2	॥	1000/-
3. వీధి దీపముల నిర్వహణ	1	॥	1000/-

గమనిక :-
1) గ్రామపంచాయతీ నందు పనిచేయుచున్న వారికి ప్రాధాన్యత ఇవ్వగలము.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిగతులను బట్టి పేమెంట్ ఇవ్వబడును.

సం॥ పల్లపోతు జాన్‌ప్రకాష్
సర్పంచ్,
గ్రామపంచాయతీ పెరికీడు

సం॥ కటికల సురేష్‌బాబు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ పెరికీడు

భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

చల్లపల్లిలో సిలువ మోస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

బందరులో సిలువ మోస్తున్న పేర్ని కిట్టు

పెదపారుపూడిలో సిలువ మోస్తున్న వర్ల కుమార్ రాజా

గుడ్లవల్లేరులో...

గుడివాడలో...

పామర్రులో సిలువ మోస్తున్న ఎంఎల్ఎ కైలే

ప్రజాశక్తి - గుడివాడ : ప్రపంచ మానవాళిని పాపాల భారి నుండి రక్షించడానికి ప్రభువైన ఏసుక్రీస్తు శిలువును ఎత్తుకుని మానవాళిని రక్షించారని ఆర్‌సిఎం1,2 ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ఎం.లూయిస్‌లు అన్నారు. క్రైస్తవులకు అత్యంత పవిత్రదినమైన గుడ్‌ఫ్రైడేను పట్టణంలో వాడవాడలా క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఏలూరురోడ్‌లోని మౌంట్‌కార్మెల్ (ఆర్.సి.ఎం.) చర్చి ఫాదర్ గుజ్జుల మైఖేల్, జాన్‌హరిష్, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్నతేరేజమ్మ (ఆర్‌సిఎం-2) దేవాయలంలో ఫాదర్ మందపాటి లూయిస్, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, ఇంటి స్వామిదాస్, కారే శ్రీనివాసరావు, వీరబత్తిన జీవరత్నం, వంగా ఆనంద్, రెబ్బా బాలరాజు, సెబాస్టియన్, క్రీస్తురాజు పాల్గొన్నారు.

గుడ్‌ఫ్రైడేలో పాల్గొన్న వెనిగండ్ల రాము, కొడాలి నానిలు

స్థానిక ఏలూరురోడ్‌లోని మౌంట్‌కార్మెల్ (ఆర్.సి.ఎం.) కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్నతేరేజమ్మ (ఆర్‌సిఎం-2) దేవాయలకు చెందిన విశ్వాసులు పట్టణంలో శిలువ మార్గాన్ని పురవీధులలో తిరుగుతున్న సమయంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, వైసిపి అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు ప్రత్యేకంగా పాల్గొని శిలువను ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి. వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నందివాడ మండలంలో : నందివాడ మండలంలోని ప్రతి గ్రామంలో పవిత్రదినమైన గుడ్‌ఫ్రైడేను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని వెన్ననపూడి, పోలుకొండ, అనమనపూడి, తమిరిశ, కుదరవల్లి, జొన్నపాడు, పుట్టగుంట తదితర గ్రామాలలో శిలువ మార్గంలో శిలువను ఎత్తుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శిలువను ఎత్తుకుని శిలువ ఘట్టాలతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. పోలుకొండ గ్రామంలోని ఆర్‌సిఎం చర్చి ఫాదర్ దొడ్ల అనిల్‌కుమార్, అనమనపూడి గ్రామంలోని సిఎస్‌ఐ చర్చి ప్యారిస్ గురువులు కనిపెడ తిమోతిబాబు, పాస్టర్ పిల్లెం దినేష్, సభ్యులు గంటా దావీదు, పిల్లెం ఏసురాజు, మోత్రు బాలస్వామి, గంటా శ్యాంప్రసాద్, దీక్షాపరులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** గుడ్ ఫ్రైడే సందర్భంగా చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిర్వహించిన సిలువ యాత్రలో అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి సిలువ మోశారు. స్థానిక చర్చి సభ్యులు, పలువురు సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండ లం చిక్కవరం గ్రామంలోని ఆర్‌సిఎం చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రై డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన క్రైస్తవ భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వేడుకలలో సంఘ కాపరులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని పలు గ్రామాలల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఆర్‌సిఎం చర్చ్ ఆధ్వర్యంలో సిలువ మార్గ శాంతి ర్యాలీని పురవీధులలో నిర్వహిం చారు. ఫాదర్ మాథ్యూ నిరాకర్, సంఘ కాపరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- ఉయ్యూరు :** ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో శుభశుక్రవారం (గుడ్ ఫ్రైడే) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్సీఎం చర్చి నుంచి వేలాది మంది భక్తులతో బయలుదేరిన శిలువయాత్ర సౌభాగ్యనగ ర్, తోట్లవల్లూరు రోడ్డు, శివాలయంరోడ్డు, మెయిన్ రోడ్డు, కాటూరురోడ్డు, బస్ స్టాండ్ సె ంటర్ మీదుగా తిరిగి చర్చిప్రాంగణానికి చేరుకుంది. విచారణ గురువులు మద్దాల వరప్రసాద్, ఫాదర్లు బాలస్వామి, జ్యోతిమ నోహర్ పాల్గొని క్రీస్తు బోధనలు వినిపించారు. అనంతరం మూడువేల మందికి అన్న సమారాధన చేశారు. 4వ వార్డు కౌన్సిలర్ సోలె సురేశ్ తదితరులు పాల్గొని సేవలందించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఏసుక్రీస్తును శిలువ వేసిన రోజును గుర్తు చేసుకుంటూ పమిడిముక్కల మండలంలోని లంకపల్లి, తాడంకి, కష్ణాపురం, మేడూరు తదితర గ్రామాలలో సిలువ యాత్ర జరిపారు. ఈ యాత్రలో మేడూరులో సిబిసిఎంసి చర్చిలో రాజారత్నం, కష్ణాపురం చర్చిలో ఏసు పాదం వీరంకిలాకు చర్చిలో వినోద రావు తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** శిలువపై ఏసుప్రభు మరణించిన రోజులు గుర్తు చేసు కుంటూ పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ పామర్రులో భక్తులతో కలిసి శిలువ మోశారు. ప్రపంచ శాంతికి అనేక ప్రవచనాలు ఇచ్చారని ఆయన తెలిపారు. **ప్రజాశక్తి-కోడూరు :** కృష్ణాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆర్.సి.యం చర్చి వద్ద నిర్వహించిన సిలువ యాత్ర ప్రత్యేక ప్రార్ధనలలో స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. కోడూరు మండల జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కన్వీనర్ పరిసే మధరావు, గుర్రం బసవయ్య, వెన్న ప్రసాద్, బండే నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి :** గుడ్‌ఫ్రైడే సందర్భంగా పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా సిలువను మోశారు. అదే విధంగా పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ సిబిసిఎంసి చర్చి పరిధిలో బ్రదర్ రెవరెండ్ తిరువీధి పీటర్, అలాగే పెదపారుపూడి సాల్వేషన్ ఆర్మీ మేజర్ విజయ్ కుమార్ లు క్రైస్తవ విశ్వాసులకు గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలో అన్ని క్రీస్తు దేవాలయాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరపల్లి సిబిసియన్సీ చర్చి సంఘ కాపరి పి. రాజారత్నం ఆధ్వర్యంలో సిలువ యాత్ర సాగిం చారు. దేవరపల్లి, గురువింద పల్లి గ్రామాలతో పాటు పమిడిముక్కల, ముదిరాజ్ పాలెం, దూడపాడు పాలెం మేడూరు కష్ణా పురం లంకపల్లి గ్రామాల్లో శిలువ యాత్ర కొనసాగించి గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. **ప్రజాశక్తి పెడన :** పెడన నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో శు క్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోటమూలలోని పునీత ఆంటోనీ పుణ్యక్షేత్రంలోనూ అలాగే కొంకేపూడి, నందిగామ, పెనుమల్లి, దేవరపల్లి గ్రామాలతో పాటు గూడూరు మండలం గూడూరు లోని సాలెం ప్రార్ధన మందిరం, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లోని ఆర్సీఎం చర్చిలలోను ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని మచిలీపట్నం శాసనసభ అభ్యర్థులు కొల్లు రవీంద్ర, పేర్ని కష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శు క్రవారం మచిలీపట్నం లో సిలువమార్గం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాదర్లు, విశ్వాసులు, ప్రజలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ శివారు కోటగిరి లంక ఆర్.సి.యం చర్చ్ ఆధ్వర్యంలో సిలువ యాత్ర నిర్వహించారు. చర్చి విచారణ గురువు గొర్రు సురేష్ మెర్లో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని సిలువ ఎత్తుకొని మోశారు. ఆయనతోపాటు ఆయన తనయుడు సింహాద్రి వికాస్ సిలువ మోశారు. ఈ సందర్భంగా సిలువ యాత్రలో పాల్గొన్న క్రైస్తవులకు మజ్జిగ పంపిణీ చేశారు. వైసిపి నాయకులు జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారా యణ, వైస్ ఎంపీపీ ది డ్ల కిరణ్, యూత్ నాయకులు చింతలపూడి బాలు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట రావు సిలువ యాత్రలో పాల్గొని సిలువను మోసారు. జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, ప్రధాన కర్ర సుధాకర్, కంచర్ల ఆనంద్, నాదెళ్ల జేమ్స్, తదితరులు సిలువ యాత్రలో పాల్గొని సిలువ మోశారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో మెయిన్ రోడ్‌లో సిలువమార్గం నిర్వహించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కంకిపాడు మండలంలోని పలు గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మండల కేంద్రమైన కంకిపాడు ఆర్‌సిఎం చర్చ్ ఆధ్వర్యంలో సిలువ మార్గ శాంతి ర్యాలీ నిర్వహించారు.

ప్రాచీన కళాఖండాన్ని పరిశీలిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పురాతన వస్తువులను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి బింబించే పురాతన వస్తువులు, కళాఖండాలను పరిరక్షించు కోవాలని ఎస్సీ, ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలో గుడి నిర్మాణానికి జరిగిన తవ్వకాలలో లభించిన మూడవ శతాబ్దం నాటి ప్రాకతిక లిపితో కూడిన కళాఖండాన్ని సురేష్ బాబు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పురాతన వస్తువులు, ప్రతిమలు దేశ ప్రాచీన చరిత్రను, అప్పటి ప్రజల జీవన శైలి ని ప్రతిబింపిస్తాయని అన్నారు. పురిటిగడ్డలో లభించిన కళాఖండానికి సంబంధించిన శిల్పం, లిపి వివరాలను ప్రజలు తెలుసుకొనేలా పురావస్తు శాఖ అధికారులు ఒక శిలాఫలకం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు మద్దాల వెంకటేశ్వరరావు, మండవ అరుణ,పండు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

ఉపాధికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామానికి చెందిన చాట్రగడ్డ శ్రీనివాసరావు గత కొన్ని నెలల క్రితం వేములపల్లి బస్ స్టాప్ సమీపంలో రేకులు షెడ్డు వేసుకుని వెల్డింగ్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రెండు వారాల క్రితం శ్రీనివాసరావు రేకుల షెడ్‌లో దొంగల పడి వెల్డింగ్ మిషన్ తోపాటు ఇనుప సామాగ్రి, బడ్డీలోని వస్తు సామాగ్రిని దొంగిలించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు శుక్రవారం బాధితుడు శ్రీనివాసరావుకు టీడీపీ ఆధ్వర్యంలో రూ.21 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల చౌదరిబాబు , పరుచూరి సుభాష్ చంద్రబోస్, గుత్తికొండ వరప్రసా దరావు, పరుచూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు గ్రామ శివారులో మద్యం అమ్ముతున్న పుట్లపల్లి వెంకటేశ్వర రావు అనే వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుండి 7 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా బెల్ట్ షాపు నిర్వహిస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బైక్‌లతో విన్యాసాలు చేస్తున్న యువకులకు కౌన్సెలింగ్

కంకిపాడు మండలం పునాదిపాడు హైవే సర్వీస్ రోడ్డులో బైక్‌పై రాష్ డ్రైవింగ్ స్టంట్స్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఆరుగురు యువకులను ఎస్ఐ సందీప్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కంకిపాడు మండల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా బైక్ పై స్టంట్ లాంటివి నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరొచ్చు

- టెక్నికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి. పద్మారావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : క్రమశిక్షణ అలవర్చుకున్న విద్యార్థులే గొప్ప స్థాయికి చేరుకుంటారని టెక్నికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి పద్మరావు అన్నారు. స్థానిక ఏ ఏ ఎన్ ఎం అండ్ వివిఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ 43 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తొలుత కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, విశిష్ట అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించగా ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ అధ్యక్షత వహించి ప్రిన్సిపాల్ 2023-24 సంవత్సరం వార్షిక నివేదికను చదివి వినిపించారు. ముఖ్య అతిథి వి.పద్మారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే గొప్ప గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు డిప్లొమా అయిన తరువాత ఉద్యోగాలపై దష్టి పెట్టినట్లయితే మంచి అనుభవంతో పాటు, ఆదాయం కూడా గడించి ఉన్నత స్థాయికి వెళ్లొచ్చని సూచించారు. విశిష్ట అతిథి పార్థసారథి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం 2020-23 సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారిలో బ్రాంచ్ టాపర్స్ 8 మందికి బంగారు పతకాలను అందచేశారు. అలాగే 2023 -ఈసెట్ లో టాప్ ర్యాంకులు సాధించిన 41 మందికి నగదు పారితోషకాలతో ప్రోత్సహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు, ప్రెసిడెంట్ వల్లభనేని సుబ్బారావు , వైస్ ప్రెసిడెంట్ కె.వి.కష్ణ రావు, కో-సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వి.రామకష్ణ, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కరుణ కుమార్, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యా రంగంలో సంస్కరణలతో ఉపాధి అవకాశాలు

- ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి
- ఘనంగా కెబిఎన్ కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తతం చేసేందుకు విద్యా రంగంలో అనేక అపూర్వమైన సంస్కరణలను తీసుకొచ్చామని ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల 59వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా తమను తాము ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా తమలోని నైపుణ్యాలను పదును పెట్టుకుని ముందుకు సాగినప్పుడు జీవితంలో చక్కగా రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలను అమలు చేసిందని వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో తీసుకొచ్చిన అనేక మార్పులను విద్యార్థులకు వివరించారు. కేబీఎన్ కళాశాల 59 సంవత్సరాలగా సమాజానికి అపూర్వమైన సేవలు అందిస్తుందని వివరించారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్ వెస్ట్‌జోన్ డీసీపీ టి.హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని సైతం గమనంలో ఉంచుకొని ముందుకు సాగాలన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా తమ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యం

వేడుకలను ప్రారంభిస్తున్న హేమచంద్రారెడ్డి

చేయటానికి పాటుపడాలన్నారు. కేబీఎన్ కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లోనూ అభివద్ధిని సాధించటం ఆనందంగా ఉందన్నారు. మిజోరాం విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి ఆచార్య దివాకర్‌తివారి మాట్లాడుతూ కళాశాల సాధిస్తున్న విజయాలను అభినందించారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులు టి శేషయ్య, తునికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 118 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో కేబీఎన్ కళాశాల 59 సంవత్సరాలుగా సామాజిక వికాసానికి పాటుపడుతుందన్నారు. విద్యార్థులు అభ్యున్నతి కోసం నిరంతం పాడుపడుతుందని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో కళాశాల సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థులకు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను తెలియజేసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయ కార్యదర్శి జివి రామారావు, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, హిందూ హైస్కూల్ కమిటీ కోశాధికారి గొళ్ల బాబా విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్, డాక్టర్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కళాశాల వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికాంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలను ప్రదర్శించి అలరించారు.

సైదారెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

సైదారెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సిపిఎం సీనియర్ నాయకులు గొట్టుముక్కల సైదారెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం రాత్రి సైదారెడ్డి స్థూపానికి సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైద రెడ్డి గ్రామానికి రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాన్ని అభివద్ధి చేశారన్నారు. గ్రామ సిపిఎం వ్యవస్థాపకులు మోరే బుజ్జి బాబయ్యకు అనుచరుడుగా ఉంటూ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎంతో కషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, షేక్ మేరా సాహెబ్, జె వెంకటరావు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిపిన దాడులలో ముగ్గురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసి వారివద్ద నుండి రెండు బైక్స్, 205 బాటిల్స్ మద్యంను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై ఎస్.మణికంఠరెడ్డి తెలిపారు. ఈ దాడులలో తెలంగాణ రాష్ట్రం వల్లభి గ్రామంకు చెందిన షేక్ నాగుల్ మీరా, షేర్ మహమ్మద్ పేట గ్రామంకు చెందిన మధులతలను అరెస్ట్ చేశారు. గండ్రాయి గ్రామంకు చెందిన బోయిన నాగరాజు పరారిలో వున్నాడు. ఎన్నికల నేపద్యంలో మద్యంను పంచిపెట్టడం, ఆనధికారికంగా నిల్వ వుంచడం తదితరాలతో సంబంధించిన సమాచారంను జగ్గయ్యపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మణికంఠరెడ్డి, ఫోన్ నెంబరు 9440902461కు తెలపాలన్నారు. ఈ దాడులోకల జగ్గయ్యపేట ఎక్సైజ్ ఎస్సై బి. సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మంచి చేసిన వారిని ఆశీర్వదించండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మెయిన్ బజార్ 4వ వార్డులో వైసిపి శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ శుక్రవారం ఎన్నికల ప్రచారం నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో

ఎమ్మెల్యేగా తన ఐదేళ్ల పదవీ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుందన్నారు

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సమాచార హక్కు చట్టం కార్యకర్త బోట్ల శివ సత్య నారాయణ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం స్థానిక విసన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు మరియు పండ్లు అందజేసి రోగుల యోగ క్షేమాలు విచారించి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక జనసేవ సంఘం ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మల్లాది వీరయ్య, సిపిఎం నాయకులు నాగరాజు, మల్లికార్జునరావు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ అనుమానాస్పద మృతి

అంతిమయాత్రలో పాల్గొన్న వెంకట కృష్ణప్రసాద్ బాబు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మున్సిపల్ కాంట్రాక్టర్ సంభంగి శ్రీనివాసరావు (55) తుని వద్ద రైలు ప్రమాదంలో అనుమానాస్పద స్థితిలో గురువారం మృతిచెందాడు. మతి చెందినట్లు తెలుస్తుంది. ఐదు రోజుల క్రితం తన తల్లితో కలిసి విజయనగరంలోని మేనమామ ఇంటికి వెళ్లాడని, బుధవారం రాత్రి విశాఖపట్నం నుండి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఒక్కడే బయలుదేరి వస్తున్నట్లు చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు నెలల క్రితం శ్రీనివాసరావు సోదరుడు, మాజీ కౌన్సిలర్ కృష్ణకిషోర్ అనారోగ్యంతో మృతిచెందారు. నెల రోజుల క్రితం శ్రీనివాసరావు కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించారు. ఇప్పుడు శ్రీనివాసరావు చనిపోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాంట్రాక్టర్ వాసు మతి రైలు ప్రమాదమా లేక హత్య అనేది అనుమానాస్పదంగా ఉంది. ఇటీవల కాలంలో జగ్గయ్యపేట పట్టణంలో కొంతమందితో భూ వివాదంలో గొడవలు జరిగాయి. ఆ గొడవల్లో సైతం వాసుపై కేసు నమోదైంది.

సంపంగి శ్రీనివాసరావు (వాసు) అంత్యక్రియలు శుక్రవారం పట్టణంలో జరిగాయి. వాసు భౌతికకాయాన్ని టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్‌బాబు సందర్శించి నివాళులర్పించారు.

దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు శుక్రవారం యాత్రికులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ దృష్ట్యా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహెూమం, శాంతికళ్యాణం సేవలోల యాత్రికులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

వేసవి సందర్భంగా దుర్గమ్మ దర్శనానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఇఒ రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగం రమా, సిబ్బంది పాల్గొన్నారు.

క్యూలైన్లలో వేచి ఉన్న యాత్రికులు

మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న ఇఒ

నేడు రన్ ఫర్ జీసస్

ప్రజాశక్తి విజయవాడ అర్బన్: గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా శనివారం నగరంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ జరుగుతుందని నిర్వాహకులు ఫాదర్ మువ్వల ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 5.30 గంటలకు ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద గల సెయింట్ పాల్స్ కథెడ్రల్ (చర్చి) ప్రాంగణం నుండి రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఈ ర్యాలీని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, సిఎస్ఐ బిషప్ టి. జార్జి కొర్నిలియస్, అన్ని క్రైస్తవ సంఘాల హెడ్స్ జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు.

రెడ్డీస్‌తో సనోఫీ హెల్త్ కేర్ భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్, సనోఫీ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్‌తో భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు రెడ్డీస్ సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.కె. కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సనోఫీ వ్యాక్సిన్ బ్రాండ్‌లను డాక్టర్ రెడ్డీస్ సంస్థ పంపిణీ చేస్తుందన్నారు. ఈభాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలకు చెందిన ఔషదాలను పంపిణీ సులువు చేసే విధంగా ఉంటుందని తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కాకాని నగర్‌లో దాసరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు శుక్రవారం టిడిపిలో చేరాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.